**గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ సి.వి.నాగార్జున రెడ్డి**
**మరియు**
**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్**

**సి.ఎమ్.ఎ.నెం.483 మరియు 625/2016**

ఉమ్మడి తీర్పు:( గౌరవనీయ *న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి ద్వారా వెలువరించబడినది.)*

విద్యావంతులైన మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి, విశాఖపట్నం, ఓ.ఎస్.నెం.526/2015 లోని ఐ.ఎ.నెం.లు468 మరియు 469/2015లలో తేది.04-12-2015న ఉత్తర్వులపై ఈ రెండు సివిల్ మిస్లేనియస్ అప్పీళ్లు దాఖలు చేయబడినవి.

ఇరు కక్షిదారుల విద్యావంతులైన న్యాయవాదులను మేము వినినాము మరియు సాక్ష్యములను పరిశీలించినాము.

ఆస్థి విభజన కొరకు అప్పీలు దారుడు దాఖలు చేసిన దావా క్రింది కోర్టులో పెండింగులో ఉన్నది.ప్రతివాదులు వారికి, మరియు అప్పీలుదారునికి మధ్య బంధుత్వమును నిరాకరించెను.సాక్ష్య పత్రములను పరిశిలించిన మీదట క్రింది కోర్టు అప్పీలుదారుడు కోరినట్లుగా, ఇంజక్షన్ ఉత్తర్వు ఇచ్చుటకు తిరస్కరించెను.

సవాలు చేయబడిన ఉత్తర్వులో, క్రింది కోర్టు ద్వారా చూపించబడిన కారణములను జాగ్రత్తగా పరిగణించిన మీదట, అనుకూలత యొక్క సమతూల్యత మరియు సరిచేయలేని నష్టము జరుగునని, ప్రాధమిక ముఖ్యాంశముల ఉనికి తనపట్ల ఉన్నవనుటలో అప్పీలుదారుడు విఫలమైనాడని *మా అభిప్రాయము.అందువలన* ఈ సివిల్ మిస్లేనియస్ అప్పీళ్లలో మాకు ఎటువంటి యోగ్యత కనుపించుట లేదు.

ఆ ప్రకారంగా సివిల్ మిస్లేనియస్ అప్పీళ్లు కొట్టివేయబడినవి. కానీ, దావా

అపరిష్కృతంగా ఉండగా, చేయబడు నిర్మాణములు మరియు అన్యాక్రాంతములు, దాని ఫలితముపై ఆధారపడి ఉండునని మరియు దావాలో అప్పీలు దారుడు సఫలమైన సందర్భములో ప్రతివాదులు దావా యొక్క సమానత్వాన్ని కోరరాదని, మేము స్పష్టము చేయుచున్నాము.

ఈ ఉత్తర్వు ప్రతి అందిన తేదినుండి ఒక సంవత్సరము తర్వాత కాకుండా, వీలైనంత త్వరగా ఒ.ఎస్.నెంబరు.526/2015 పరిష్కరించు ప్రయత్నం చేయవలెనని క్రింది న్యాయస్థానమును ఆదేశించబడినది.

సి.ఎం.ఏలు కొట్టివేయబడిన క్రమంలో, అప్పీలుదారుడు మధ్యంతర ఉపశమనమునకు, వేసిన సి.ఎం.ఎ.ఎం.పి. నెం.953 మరియు 1286/2016 నిష్ఫలమైనవిగా కొట్టివేయబడినవి.

..................................................

*న్యాయమూర్తి,సి.వి.నాగార్జున రెడ్డి*

............................................

*న్యాయమూర్తి జి.శ్యామ్ ప్రసాద్*

*07 సెప్టెంబర్, 2016*